క్లుప్తంగా

బీజేపీని గద్దె దింపాలి



పెదవేగిలో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నేతలు

పెదవేగి : కార్మిక చట్టాలను రద్దు చేసిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని జే గోపి పిలుపు నిచ్చారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెదవేగి మండల కేంద్రంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు జే గోపి, మండల కార్యదర్శి పొనుగుపాటి ప్రసాద్ మాట్లాడారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రద్దు చేయడం కార్మిక వ్యతిరేక చర్యని దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత మతోన్మాద ఎజెండాను అమలు చేస్తోందని అన్నారు. మండల అధ్యక్షుడు బైగాని రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి కార్మికులు ఘనంగా వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ దుర్గారావు, టీ గంగరాజు పంచాయతీ వర్కర్లు, బిల్డింగ్ వర్కర్లు, యాడ్ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మానవత ఆర్థిక సాయం అందజేత

భీమడోలు: భీమడోలు మానవత సేవా సంస్థ సభ్యులు మంగళవారం అంబర్‌పేట పంచాయతీ పరిధిలోని వడ్లపట్లకు చెందిన నిస్సహాయక స్థితిలో ఉన్న పలివెల ప్రసాద్, ఎం.వెంకటేశ్వర్లు, మానురాజు భీమమ్మ కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులను అందించారు. సాయిరామ్ క్లాత్ షోరూమ్ అధినేత, వైసీపీ నేత పున్నం గోపి ఆర్థిక సాయంతో నూతన వస్త్రాలను బహూకరించారు. పక్షవాతంలో బాధపడుతున్న కనికెళ్ల గోపయ్య, సిద్దాబత్తుల మునయ్య, హృద్రోగంతో బాధపడుతున్న సీమల అరుణ కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేల చొప్పున రూ.15వేల ఆర్థిక సాయాన్ని అందించారు. మండల చైర్మన్ గుల్ల నూకరాజు, మండల కన్వీనర్ పంచకర్ల సత్యనారాయణ, సంస్థ ప్రతినిధులు పసుపులేటి సత్యనారాయణ, ఉన్నమట్ల సత్యనారాయణ, గోనుగుంట రమణశంకర్, అల్లాడ ప్రసాద్, రామిశెట్టి గోపి, మనుమాళ్ల స్వామి, సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విచారణ సక్రమంగా నిర్వహించాలి

దెందులూరు : దెందులూరు గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం చేయకుంటే సమాచార హక్కు చట్టంలో వివరాలు అడిగి సంవత్సరం అయినా ఎందుకు ఇవ్వడం లేదని దెందులూరు ఏఎంసీ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ నేత పులిపాటి శ్యామలాదేవి అన్నారు. మంగళవారం దెందులూరులో ఆమె మాట్లాడుతూ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు అందడంతో జిల్లా అధికారులు, విచారణ అధికారులను నియమించారని తెలిపారు. కలెక్టర్ జోక్యం చేసుకుని విచారణ సక్రమంగా పూర్తి స్థాయిలో నిర్వహించేలా పర్యవేక్షణాధికారిణి నియమించాలని శ్యామలాదేవి కోరారు.

నకిలీ సర్టిఫికెట్‌పై విచారణ చేయాలి

దెందులూరు: కొత్తగూడెం పంచాయతీలో సింగవరం సివారులో పంజరపు ప్రసాద్ ఆరోగ్యం బాగానే ఉన్నా ఏ విధమైన అంగవైకల్యం లేకపోయినా నకిలీ వికలాంగ సర్టిఫికెట్‌తో పింఛన్ కోసం సచివాలయ సిబ్బందిపై ఒత్తిడి చేస్తున్నారని సర్పంచ్ పరసా లక్ష్మీ సుజాత ఆరోపించారు. రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు పూర్తిస్థాయి విచారణ నిర్వహించి, దీనిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మిని సర్పంచ్ లిఖిత పూర్వకంగా కోరారు.

కనకదుర్గమ్మవారి ప్రసాదం అందజేత

దెందులూరు: విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ప్రసాదాన్ని బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి మంగళవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్‌కు అందజేశారు. అమ్మవారి కుంకుమ, వస్త్రాలను అందజేశారు. ఎమ్మెల్యే, ఏఎంసీ చైర్మన్ డైరెక్టర్ వేదకుమారికి కృతజ్ఞతలు తెలిపారు.

చల్లబడిన వాతావరణం

గణపవరం: వారం రోజులుగా జనాన్ని ముప్పు తిప్పలు పెట్టిన రోహిణికార్తె ఎండల తీవ్రత మంగళవారం ఒక్కసారిగా మాయమైంది. ఉదయం నుంచే ఆకాశం మేఘావృత్తమై మబ్బులు కమ్మి చల్లని గాలులు వీయడంతో ప్రజలు వేసవితాపం నుంచి ఉపశమనం పొందారు. వాతావరణం ఆహ్లాదకరంగా మారడంతో గ్రామాలలో విద్యార్థులు, యువకులు ఉదయం నుంచే ఆటపాటల్లో మునిగి తేలారు. పాఠశాల మైదానాలు, మిల్లు కల్లాలు, పూడిక చేసిన లేఅవుట్ స్థలాల్లో క్రికెట్, కబడ్డీ వంటి ఆటలాడుతూ కేరింతలతో కాలం గడిపారు. మధ్యాహ్నం సమయంలో చిరుజల్లులతో ప్రారంభమై భారీ వర్షం కురియడంతో వాతావరణం పూర్తిగా చల్లబడి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు ప్రజలను తారెత్తించాయి. రోజూ 45 డిగ్రీల నుంచి 48 డిగ్రీలవరకూ ఉష్ణోగ్రతలు నమోదవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం వాతావరణం పూర్తిగా చల్లబడటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

సంక్షేమ పాలనలో దేశానికే ఆదర్శం



భీమడోలులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని సన్మానిస్తున్న నాయకులు



దెందులూరులో బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

భీమడోలు: నాలుగేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలులోని వీసీ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం రాత్రి నవశకానికి నాలుగేళ్ల – ఉంగుటూరు నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. తొలుత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే వాసుబాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని అన్నారు. చంద్రబాబు బూటకపు హామీలిస్తూ ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకు సిద్ధ పడ్డాడని, ఆయనను ఏపీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా రాష్ట్రం, నియోజకవర్గంలో వైసీపీ విజయ పతాకం ఎగురవేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు జెడ్పీటీసీలు తుమ్మగుంట భవానీరంగ, కొరిపల్లి విజయలక్ష్మీ కోడే కాశీ, ఎంపీపీలు కనమాల రామయ్య, గంటా శ్రీలక్ష్మీ, ధనికొండ ఆదిలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్లు రావిపాటి సత్యశ్రీనివాస్, మరడ వెంకట మంగారావు, సంకు సత్యకుమార్, దండు రాము, భీమడోలు, పోలసానిపల్లి, కురెళ్లగూడెం, అంబర్‌పేట, కోడూరుపాడు సర్పంచులు పాము సునీతా మాన్‌సింగ్, షేక్ రహీమాబేగం హసేనా, గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, ఏపూరి భానుదీపిక, మానుకొండ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్; చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు గోలి సుబ్బారావు, మండల సాగు సలహా సంఘం అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ మద్దుల రాజా, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, మాజీ ఉపసర్పంచ్ అంబటి నాగేంద్ర ప్రసాద్, వైసీపీ నేత సుతాపల్లి ప్రసాద్, భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు చేసిన సీఎం జగన్

పెదపాడు: ఎన్నికల సమయంలో వైఎస్సార్ సీపీ ప్రజల ముందు ఉంచిన మేనిఫెస్టోలోని హామీల్లో 92 శాతం అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లి గత ప్రభుత్వ మేనిఫెస్టో, ప్రస్తుత ప్రభుత్వ మేనిఫెస్టోను ప్రజలకు వలంటీర్లు, నాయకులు వివరించాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. మండలంలోని వట్లూరు టీటీడీసీలో మంగళవారం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ కార్యకర్తలు, వలంటీర్లను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. తొలుత ప్రభుత్వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్‌లు కట్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటైన నాలుగేళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, రైస్‌మిల్లర్స్ అసోయేషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి దుశ్శాలువా, పూలమాలలతో, సత్కరించి మెమోంటోను అందించారు. ఏఎంసీ అధ్యక్షుడిగా నియమితులైన అప్పన ప్రసాద్‌ను నాయకులు సత్కరించారు. జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్న కుమారి ఏసురాజు పాల్గొన్నారు.

బళ్ల రేవుతూము సెంటర్‌లో వేడుకలు

పెదపాడు: స్థానిక బళ్ల రేవుతూము సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నాయకులు గోకా శంకరరావు, కొత్తూరు విమలారావు, నరహరశెట్టి సోంబాబు పాల్గొన్నారు.

దెందులూరులో బస్టాండ్ సెంటర్‌లో సందడి

దెందులూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో మరోసారి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయటం తథ్యమని విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, దెందులూరు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పోకల రాంబాబు అన్నారు. మంగళవారం దెందులూరు మండల సచివాలయ కన్వీనర్ పార్టీ జిల్లా కార్యదర్శి కట్టా ఏసుబాబు, గౌడయూత్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల సంబరాలు నిర్వహించారు. తొలుత కేక్‌ను కట్టా యేసుబాబు, జిల్లా కార్యదర్శి చల్లా మేరిరాజు, వేద కుమారి, రాంబాబులు కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతి రావు, పార్టీ సీనియర్ నాయకులు కట్టా వెంకట సుబ్బారావు, వన్నెకూటి సుందరం, ఐనంపూడి రాము, వార్డుమెంబర్ కృష్ణవేణి ఉన్నారు.

చేబ్రోలులో..

ఉంగుటూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదవర్గాల పక్షపాతి అని పలువురు పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం చేబ్రోలులో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నాలుగేళ్ల పాలన పండుగ నిర్వహించారు. వైసీపీ నాయకుడు సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావుబాబ్జి, మాజీ సర్పంచి కరణం బుజ్జి, పార్టీ యువత మండల అధ్యక్షుడు ఆకులరాజా, ఎంపీటీసీలు రాయిలక్ష్మి, మనసాల కోటేశ్వరావు, గుట్లశ్రీను, దువ్వాక లోవరాజు, షేక్ బాబావల్లీ, జాహంగీర్ పాల్గొన్నారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యులు ఎం.జాన్సన్, గంటాశ్రీనివాసరావు

భీమడోలు: గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తామని భీమడోలు ఎంపీపీ కనుమాల రామయ్య అన్నారు. భీమడోలు ఎంపీపీ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీటీసీ సభ్యులు ముళ్లగిరి జాన్సన్, గంటా శ్రీనివాసరావులతో పాటు పలువురు సభ్యులు పలు సమస్యలను సమావేశంలో లేవనెత్తారు. సర్పంచ్ భలే రాంబాబు మాట్లాడుతూ ఆగడాలలంక, చెట్టున్నపాడుకు లైన్‌మెన్లు లేని కారణంగా విద్యుత్ సరఫరాలో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నామన్నారు. సమావేశంలో రూ.35.50 లక్షల విలువ గల ఎంపీపీ నిధులతో పైపులైన్, రోడ్లు నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సమర్పించారు. రూ.80 లక్షలు మంజూరైనా అభివృద్ధి పనులు జరగడం లేదని, వాటిని పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ మాట్లాడుతూ భీమడోలు గ్రామ పంచాయతీలో అదనంగా ఏర్పాటు చేసిన బోర్‌కు విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరారు. తహసీల్దార్ షంషూద్దీన్ మాట్లాడుతూ మండలంలోని సమగ్ర భూసర్వే కార్యక్రమం పది రోజుల్లో ప్రారంభమవుతుందన్నారు. ఇరిగేషన్ ఏఈ మాధవరావు మాట్లాడుతూ జూన్ 1న ఖరీఫ్ సాగుకు గోదావరి కాల్వకు నీటిని విడుదల చేస్తున్నారని, ఈలోగా కాలువల్లో తూడు తొలగింపునకు ఏర్పాట్లు చేసామన్నారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతి, వైస్ ఎంపీపీ డోకల వాసంతి, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ జూనియర్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సర్వాంగ సుందరంగా జగనన్న కాలనీలు



పిప్పర జగనన్న కాలనీలో ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: జగనన్న కాలనీల్లో అన్ని వసతులు కల్పించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం గణపవరం మండలం పిప్పరలో రూ.5లక్షల వ్యయంతో నిర్మించనున్న వైఎస్సార్ జగనన్న కాలనీ ముఖద్వార నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు దాదాపు 75 శాతం పూర్తయ్యాయని, మిగిలిన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని కాలనీల్లో విద్యుత్, రోడ్లు, మంచినీటి సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఎంతో ఆనందంగా సొంత ఇంటిలోకి వెళ్తున్నామని ఆనందపడుతుంటే ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు పేదలను అవమానించేల ఇళ్ల స్థలాలను శ్మశానంతో పోల్చడం దారుణమన్నారు. ఈసందర్భంగా ఆయన కాలనీలో ఇళ్లనిర్మాణ పనులు పరిశీలించారు. ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మిబాబులు, సర్పంచ్ కాకర బేబి, మండల ఉపాధ్యక్షురాలు నీతిపూడి వీరమ్మ, ఎంపిటిసి సభ్యురాలు వీరవల్లి దానమ్మ, మండల వైఎస్సార్‌సిపి కన్వీనర్ దండు రాము, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో మెరుగైన వైద్యం



ముండూరులో విలేజ్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో తేవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం ముండూరులో విలేజ్ హెల్త్ క్లినిక్‌లో వైద్య సేవలను ఎమ్మెల్యే, ఏపీ ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్‌చేసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై సీఎం జగన్ దృష్టి సారించి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. పెదవేగి మండలంలోని 28 సచివాలయాల పరిధిలో గ్రామ స్థాయి విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మించి నైపుణ్యత కలిగిన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. నేడు మేజర్ పంచాయతీ ముండూరు ప్రజల వైద్య అవసరాల దృష్ట్యా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ రాచూరి దేవిబాల, సొసైటీ ప్రెసిడెంట్ చెరుకూరి ప్రసాద్, గుత్తా ప్రసాద్, సచివాలయ కన్వీనర్ బలుసు బాలచంద్రశేఖర్, బలుసు మునికుమార్, తహసీల్దార్ ఎన్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, డాక్టర్ మాధవి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘంటా ప్రసాద్, బలుసు శ్రీధర్, సప్పా మోహనమురళి, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాల రద్దు దుర్మార్గం

భీమడోలు: కార్మిక చట్టాల రద్దు దుర్మార్గమైన చర్య అని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు అన్నారు. సీఐటీయూ 73వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాతూరు గోడౌన్ వద్ద సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు మత్తే ప్రసాద్, గడ్డి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

జన సంక్షేమమే ధ్యేయంగా నాలుగేళ్ల పాలన



పిప్పర జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన ఇంటి యజమానికి సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: నాలుగేళ్లుగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో ప్రతిపేద కుటుంబం తలుపు తట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల ఆరాధ్య దైవంగా నిలిచారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం గణపవరం మండలం పిప్పర గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకూ ఏ ప్రభుత్వమూ అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగన్‌కు మనమంతా అండగా ఉండాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్నది ఆరా తీశారు. పథకాలకు సంబంధించిన బ్రోచర్లు అందజేశారు. కార్యక్రమంలో గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ దేవారపు సోమలక్ష్మి బాబులు, సర్పంచ్ కాకరబేబీ, తహసీల్దార్ పమ్మి లక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు నీతిపూడి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరవల్లి దానమ్మ, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ దండు రాము, గ్రామ పార్టీ నాయకులు కాకర శ్యాం, ముత్యాల రాంబాబు, ప్రకాష్‌రాజు, ఐఎస్ ఎస్‌రాజు, ముగ్గుళ్ల అప్పారావు, మద్దాల రామకృష్ణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం చిన్నారుల ఉన్నతికి సోపానం

భీమడోలు: విద్యార్థి దశ నుంచి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్న సంకల్పంతో చేపట్టిన శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ఉల్లాసభరిత వాతావరణంలో మంగళవారం జరిగాయి. భీమడోలు గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతులకు హాజరైన చిన్నారులకు మండే సుధాకర్ పలు అంశాలు వివరించారు. పూళ్ల, గుండుగొలను గ్రంథపాలకులు డీఎస్‌బీ అమర్‌నాథ్, జి.నాగమణి, రిసోర్స్‌పర్సన్లు బి.పరశురాములు, ఈతకోట భవ్యశ్రీ, యోగా గురువు కురెళ్ల కిషోర్ పాల్గొన్నారు.

చిన్నారులకు కంప్యూటర్ శిక్షణ

పెదపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా చిన్నారులకు మంగళవారం కంప్యూటర్ శిక్షణ అందించినట్లు గ్రంథపాలకుడు జీ రాంబాబు తెలిపారు. పెదపాడు మానవత శాఖ ఆధ్వర్యంలో కుకునూరి రామకృష్ణారావు (రాంబాబు) చిన్నారులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి : అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం శరవేగంగా అడుగులు ముందుకు వేస్తోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పెదవేగి మండలం ముండూరు సచివాలయ పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యేకు ప్రజలు హారతులు పట్టి, పూలతో ఘనస్వాగతం పలికారు. గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ సంక్షేమ పాలనకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముండూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రూ.60 లక్షలతో డ్రెయిన్లు, రూ. కోటితో సీసీ రోడ్లు, రూ.92 లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పనులు ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే గ్రామంలో ఉన్న ఇతర సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలిచ్చారు.జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ రాచూరి దేవిబాల, మండల సచివాలయ కన్వీనర్ కేశన సతీష్, గ్రామ కన్వీనర్ బలుసు బాలచంద్రశేఖర్, పార్టీ నాయకులు బలుసు మునికుమార్, ఆళ్ళ విజయ్‌గోపాల్, వీరమాచినేని నాగబాబు, మేకా లక్ష్మణరావు, పాకలపాటి ఫిలిప్, గుత్తా ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు సభ్యులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు అధికార దాహం అధికం

- ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బాబు
- టీడీపీకి రాజకీయ భవిష్యత్తు లేదు
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



వలంటీర్లకు వందనం కార్యక్రమంలో అవార్డు గ్రహీతను దుశ్శాలువాతో సత్కరిస్తున్న అబ్బయ్యచౌదరి

పెదపాడు : చంద్రబాబుకు అధికార దాహం అధికమని, కుర్చీ ఎక్కాలన్న తాపత్రయంతో పచ్చి అబద్ధాలాడుతూ ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని ప్రజలను అయోమయానికి గురిచేయాలని చూస్తున్నారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరు టీటీడీసీలో వలంటీర్లకు వందనం కార్యక్రమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ జగనన్న రాజ్యంలో వలంటీర్లే సైనికులని చెప్పారు. తన ఆలోచనలను ఆచరణలో పెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. వలంటరీ వ్యవస్థ విజయవంతమవడంతో చంద్రబాబు మతిస్థిమితం లేని వ్యక్తిలా మాట్లాడుతున్నాడన్నారు. మంచిచేస్తేనే మాకు ఓటు వేయండని అడగగల దమ్మున్న నాయకుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఇళ్ల స్థలాలపై విమర్శలు చేస్తున్న టీడీపీ నాయకులు 14ఏళ్లలో ఏ ఒక్కరికైనా స్థలం కొని ఇళ్లు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. ప్రజల మద్దతు వైఎస్సార్ సీపీకి మెండుగా ఉందని ఆయన కోరారు. ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, జిల్లా రైసు మిల్లర్స్ అసోయేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యన్నారాయణ ఏలూరు డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు కాటి సుధాకర్ మాట్లాడారు.

వలంటీర్లకు అవార్డులతో ప్రోత్సాహం

వలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న అవార్డులు అందించి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అన్నారు. అనంతరం వలంటీర్లు సేవలను కొనియాడారు. సేవా వజ్ర అవార్డును పొందిన అప్పనవీడు వట్లూరు వలంటీర్లు ఎస్ దుర్గారావు, ఎస్ వరలక్ష్మిలను సేవా రత్న అవార్డులు పొందిన అప్పనవీడు, కొక్కిరపాడు, వట్లూరు గ్రామాలకు చెందిన వలంటీర్లు ఎం శ్రీవేణి, గాలంకి పద్మ, గుడిపూడి జ్యోతి, మరీదు రజిత, ఎస్ శ్రీలక్ష్మిను సేవా మిత్ర వలంటీర్లను దుశ్శాలువాతో సత్కరించి, పతకాలు అందించారు. ఇంద్రకీలాద్రి ట్రస్టుబోర్డు మెంబరు తొత్తడి వేదకుమారి, మండల ఉపాధ్యక్షులు అప్పన పద్మా వతి, రెడ్డి స్వర్ణకుమారి, వట్లూరు, కలపర్రు, అప్పనవీడు, కొక్కిరపాడు, తోటగూడెం,నాయుడు గూడెం సర్పంచ్‌లు గుజ్జుల రత్నకుమారి, వట్రపు విష్ణుతులసి కోటిరెడ్డి, చిన్నా ఝాన్సీ, మరీదు రెడ్డియ్య, ఏనుగ అబ్రహం, సిద్దాబత్తిన జోజమ్మ, ఎంపీటీసీలు మాగంటి ఆదిలక్ష్మి, త్సవలం కనకదుర్గ, వీరంకి బుజ్జి, కంభాల నాగరాజు, పూడి అప్పలస్వామి, మారుమూడి కృపామణి, కడిమి గోవిందరావు, కొండేలాజరు, కోట గోవర్ధన్, కేశన సతీష్, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు గెడ్డం సుధీర్, గుణుపూరు మహేష్, పూడి రంగప్పారావు, పెదపాడు ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంఈఓ నర్సింహమూర్తి పాల్గొన్నారు.